# అగ్ని జ్వాలలలో నడిచేవ్యక్తి సిలువలో యేసు ద్వారా అతని పాపవిమోచన చెల్లించబడినదని కనుగొనుట.

ఈ క్రింద ఇవ్వబడినది పెరుమళ్ వెంకట్ నాయుడుగారి కథ, అతని కుటుంబ సభ్యులచేత ఈ సైట్‌కి అందించబడినది.

ఆయన కుటుంబ పరిచయము:

1929వ సంవత్సరములో పెరుమళ్ వెంకట్ నాయుడుగ జన్మించిన పీటర్ నాయుడు, ఫిజి ద్వీపములలో జన్మించి పెంచబడెను. అతని తండ్రి ఇండియాలోని తమిళనాడునుండి బ్రిటిష్ ప్రభుత్వ కాలములో ఫిజిలో ఒప్పందముచేసికొనిన కూలీగా పనిచేయుటకు వెళ్ళెను. పీటర్ ఎన్నో వివిధ కార్యకలాపాలను ఆనందించుచూ పెరిగెను, ఆ గొప్పవాటిలో ఒకటి అతడు ఫిజియొక్క జాతీయ సాకర్ టీమ్‌కు ప్రతినిధిగా ఉండడం. ఆ తర్వాత అతడు అకౌంటెంట్(లెక్కలు వ్రాసేవాడు)గా అగుటకు న్యూజిలాండ్‌లోని వెల్లింగ్‌టన్‌లో విక్టోరియా విశ్వవిద్యాలయమునకు పెద్ద చదువులకై వెళ్ళెను. న్యూజిలాండ్‌లో ఉన్నప్పుడు వారి జాతీయ టీమ్‌లోకూడా సాకర్ ఆడినాడు. అతడు ఫిజికి తిరిగి వచ్చినప్పుడు వివాహము చేసికొనెను. అదే సంవత్సరములో ఫిజి గవర్నమెంట్‌లో రెవెన్యూ సర్వీసు విభాగములో అతని ఉద్యోగమును మొదలుపెట్టెను. 1969వ సంవత్సరములో అతడు భార్య, పిల్లలతో ఆస్ట్రేలియాకు వలస వచ్చెను. తరువాత 1977వ సంవత్సరములో అతడు జీవించి పనిచేసిన అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని కాలిఫోర్నియాకు కుటుంబముతో సహా తరలివచ్చెను. అతడు ఎక్కడ జీవించినను, ప్రభువును సన్మానించి, ఆయనను సేవింపవలెననునదియే అతని ఆశ. అతడు బైబిలును బోధించుటలోను, ప్రసంగించుటలోను, సువార్తను చెప్పుటలోను చాల చురుకుగానుండెను. 1989వ సంవత్సరములో అతడు ప్రేమించి సేవించిన ప్రభువు మరియు రక్షకునిచేత పరలోకములోని గృహమునకు పిలువబడెను.

ఈ క్రింద ఇవ్వబడినది, పీటర్ నాయుడుచేత వ్రాయబడినది బిల్లీగ్రామ్ సువార్తిక సంస్థవారి డిసిషన్ పత్రికలో 1978లో ప్రచురించబడినది. నేను మంటలలో నడిచే

భక్తిగల ఒక వ్యక్తిని, ఫిజి ద్వీపాలలో ఒక సాంప్రదాయ హిందూ తలిదండ్రులకు జన్మించితిని. మా గృహములో ఒక గది ప్రార్థన మరియు ఆరాధనకు మాత్రమే ప్రత్యేకించబడినది. ఈ గది ఎప్పుడునూ చాల శుభ్రముగా ఉంచబడేది. ఒక వైపున ఆకర్షణీయమైన మరియు అసాధారణమైన రీతిలో చిత్రించిన బొమ్మలు, విగ్రహములు మరియు వివిధ దేవతల ప్రతిమలతో నింపబడిన ఒక మత ప్రాముఖ్యత కల్గిన స్థలము. కొన్నిటిని పేర్కొనెదను - కృష్ణ, గణేశ్, బ్రహ్మ, విష్ణు మరియు సుబ్రమణ్యం. ఆ ప్రదేశమంతయు భయభక్తులతో కూడిన భావావేశాలను కల్గించుటకు పుష్పములతో అలంకరించబడి అమర్చబడియుండెను. మేము ప్రార్థనలు మరియు జపములు చేయకముందు అగరు వత్తులు కాల్చి పవిత్ర దీపాన్ని వెలిగించెడివారము. ప్రత్యేక సందర్భాలలో మేము మా చెంపలను మరియు శరీరములోని ఇతర అవయవములను కోసికొనుటకు లోహపు కడ్డీలను వాడెడివారము. ప్రతి సంవత్సరమునకొకసారి ఆగష్టు నెలలో కాళి మరియు మరియమ్మన్ దేవతలను ఆరాధించి వారిని సంతోషపరచుటకు మంటలమీద నడిచెడి క్రతువును జరుపుకొనుచుండెడివారము. ఆ దినములలో కూడా ఇంత చేసిననూ నిజంగా పరిశుద్ధమైన మరియు నీతిగల దేవుని సంతోషపరచక మరియు శాంతించలేక పోయితినని నేను తెలిసికొంటిని. నేను చేసిన దానిలో నా యదార్థతకు మరియు నమ్మకత్వానికి సంబంధించి ఏమి ప్రశ్నలేదు. అయిననూ, నా పాపములు నా మీదనే ఉన్నట్లు తెలిసికొంటిని. నేను మోయుచున్నది వదిలించుకోలేని ఒక భారము, నేను తప్పుడు పనులు చేసితినని నాకు తెలియును మరియు వాటిని సరిచేసికొనుటకు మార్గమేమియు లేదు. ఫలితముగా, ఏదో ఒక రోజున నేను దేవుని ఎదుర్కొనినప్పుడు, నా పాపవిమోచనా క్రయధనాన్ని చెల్లించాలి. " నా పాపములు" గురించిన ఆలోచన నాతో ఎప్పుడునూ ఉండెను.

దేవుడు న్యాయవంతుడు, ఆయన మనము చేసిన మంచిపనులను చెడ్డ పనులతో తూచినపుడు, చెడుపనులు ఎక్కువగా ఉన్నట్లైతే స్వాభావికంగా వాటి ఫలితాలను అనుభవించాలని భక్తిగల బోధకులు చెప్పుట నేను తరచుగా వింటిని. కాని దీనికి వ్యతిరేకమైనది జరిగినట్లైన, అప్పుడు మనకు బహుమానము దొరుకును. ఈ విధమైన బోధ నన్ను ఆకర్షించలేదు, ఎందుకంటె మానవరీత్యా చూచినా, నేను చేసిన మంచి అంతయు నా పాపములు క్షమించబడటానికి సరిపోదని నాకు తెలియును.

1959వ సంవత్సరము, ఏప్రిల్‌లో న్యూజిలాండ్‌లోని వెల్లింగ్‌టన్ విశ్వవిద్యాలయములో నా ఆఖరి సంవత్సరములో ఒక లెక్చరర్ బిల్లీ గ్రామ్ అనే ప్రసంగికుని ఆకర్షణవలన ఆ రాత్రి తగ్గిపోయిన విద్యార్థుల హాజరును గూర్చి చెప్పేటప్పుడు నేను లెక్చర్ గదిలోనుంటిని.

కొన్ని దినములైన తర్వాత బిల్లీ గ్రామ్‌గారి సభలలో నావంటి మానవాళి పూర్వరంగాలున్న ఇతర విద్యార్థులతో నన్నునేను కనుగొంటిని. అత్లెటిక్ పార్కులో అరవైవేలమంది ప్రజలతోఉన్న పెద్ద గుంపును చూచుటకు నేను చాల ఆశ్చర్యపోతిని. ఇంతకంటె ముందు, క్రైస్తవ విశ్వాసమును గురించిన జ్ఞానము నాకు లేదని ఒప్పుకోక తప్పదుకాని నాకు ఒక విషయము ఖచ్చితంగా తెలుసును. అది, నాలో ఏదో అసాధారణమైన విషయము జరుగుచున్నది. " నీవు పాపివనియు, పరలోకములోనికి ప్రవేశించి దేవుని కలిసికొనుటకు నీవు మంచివాడవుకాదనియును నీకు ఇప్పటికే తెలుసును. అయితేమరి నీవు దేవుని మార్గమును ఎందుకు అంగీకరించవు? ఆయనే నీకు ఒక మార్గమును ఏర్పాటు చేసియున్నాడు; నీ పాపముల కొరకు చనిపోయిన ఒక మధ్యవర్తి నీకు కలడు." అని ఎవరో నాతో చెప్పుచుండిరి. మొదట నేను ఈ స్వరమును నిర్లక్ష్యము చేసితిని. కాని తర్వాత నన్నునేను సమర్పించుకొని ఆ బోధకుని ఆహ్వానమునకు స్పందించితిని.

ఒక విషయమును నేను రూఢిగా మరియు ఖచ్చితముగా చెప్పగలను. అదేమనగా నేను ఆ బోధకుని ఆశకల్గించు మాటలచేత విశ్వాసములోనికి వచ్చుటకు మోసగించబడలేదు. అక్కడనున్న మనుష్యులను సంతోషపరచవలెననే ఆలోచనను కలిగియుండలేదు. హిందువునిగా నా హిందూ మతసాంప్రదాయములను గూర్చి నేనెంతో గర్వించుచున్నాను. నాకు అవసరమైనది మతము కాదుగాని నీతి మరియు పరిశుద్ధత కల్గిన దేవుని డిమాండులను తీర్చే వ్యక్తిగతమైన అవసరతను కల్గియున్నాను. నేను దేవునితో సరియైన సంబంధమును కలిగియుండుటకు ఆశను కలిగియుంటిని. నేను " విశ్వాసముతో " ఈ అడుగు ముందుకు వేసితిని. నేను ఒక క్రొత్త మతమును అంగీకరించలేదుకాని ఒక వ్యక్తిని అంగీకరించితిని. నేను యేసు క్రీస్తును అంగీకరించి సిలువలో ఆయన సంపూర్తిచేసిన కార్యమును నమ్మితిని. నాకు బదులుగా ఇక్కడ ఆయన ఉన్నాడని నేను నమ్మితిని. దేవుని కుమారునిచేత నా

పాపక్రయధనము చెల్లించబడినది. నేను మోయుటకు నా స్వంత పాప భారమేమియు నాకిక లేదు.

యేసు క్రీస్తు ప్రభువును నా జీవితములోనికి అంగీకరించినందున దేవుని వాక్యాధికారములో నా జీవితము " రక్షకునిలో నిత్యమైన భద్రతను కల్గియున్నది."